# దివ్యాంగుల ప్రచార బస్సు రథయాత్రకు ఘన స్వాగతం

- యాత్రకు స్వాగతం పలికిన పాల్వంచ శాఖ బ్రహ్మకుమారి పద్మజ
- దివ్యాంగుల సమానత్వం, పరిరక్షణ, సాధికారత సాధించడమే మా లక్ష్యం
- ప్రచార బస్సు రథయాత్ర ఇంఛార్జి బ్రహ్మకుమారి సుమలత
- పాల్వంచశాఖ ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం.. భారీ ర్యాలీ
- బస్సు ప్రచార రథయాత్రకు జెండా ఊపి ప్రారంభించిన కామాండెంట్ రమణ రెడ్డి




**శామ్, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)**

బ్రహ్మకుమారీస్ చేపట్టిన బస్సు ప్రచార రథయాత్ర భద్రాద్రి జిల్లా పాల్వంచ చేరుకున్న సందర్భంగా పాల్వంచ శాఖ బ్రహ్మకుమారి పద్మజ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాల్వంచ కేఎస్పి రోడ్ నందు గల బ్రహ్మ కుమారీస్ మెడిటేషన్ సెంటర్‌లో దివ్యాంగుల దినోత్సవపు కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన అనంతరం కార్యక్రమ నిర్వాహకులు పద్మజ మాట్లాడారు. గొప్ప సంకల్పంతో బృహత్తరమైన కార్యక్రమాన్ని బ్రహ్మకుమారీస్ చెప్పట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు ఎంతో ధైర్యాన్ని, ప్రేరణను ఇస్తు వారికి ఇస్తున్నామని తెలిపారు. అవయవాలు లేకపోవడం దివ్యాంగులు కాదని, ఈ జన్మలో భగవంతుణ్ణి తెలుసుకోకపోతే నిజంగానే అవిటి, గుడ్డి వారిగా అజ్ఞానులుగా మిగిలిపోతామని తెలుపుతూ ఈ ప్రచార బస్సు రథయాత్ర ద్వారా ఎంతో మందికి మేలు జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

ప్రచార బస్సు రథయాత్ర ఇంచార్జి బ్రహ్మకుమారి సుమలత మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల వారితో కలిసి ముందుకు సాగే క్రమంలో బాగంగా దివ్యాంగులకు అండగా నిలవాలి.. వారికి ఆత్మ ధైర్యం ఇచ్చి వారి పరిరక్షణ, సమానత్వం, సాధికారత కోసం భాగస్వామ్యం అవ్వాలనే గొప్ప సంకల్పంతో ఈ బస్సు ప్రచార రథయాత్ర చేపట్టామని తెలిపారు. పాల్వంచ బ్రహ్మకుమారి పద్మజ ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

టీపీసిసి సభ్యులు ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ చాలా మంచి కార్యక్రమాన్ని చేపట్టడం మంచి పరిణామం అని, దివ్యాంగుల కోసం ప్రభుత్వాలు న్యాయం చేయడం లేదని, దివ్యాంగుల కోసం తానెప్పుడూ ముందు ఉంటాను అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆరవ స్పెషల్ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ రమణ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మకుమారీస్ తమకు ఎంతో ఆత్మీయ సోదరిమణులని, వారు ఎంతో మందికి మెడిటేషన్ ద్వారా నిస్వార్ధంగా ప్రశాంతమైన జీవితాన్ని అందిస్తున్నారన్నారు. ప్రపంచంలో ప్రతి ఒక్కరు బాగుండాలి అనేదే వారి లక్ష్యమని, పాల్వంచ శాఖలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా బావుందన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు తప్పకుండా నా వంతుగా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాను అని ఎంతో ధైర్యాన్ని ప్రేరణను అందించారు.

అనంతరం దివ్యాంగులకు బ్రహ్మకుమారీస్ మరియు అతిధుల చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథిగా వచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆరవ బెటాలియన్ కమాంటెండ్ రమణ రెడ్డి జెండా ఊపి బస్సు యాత్ర ప్రారంభించారు. అందరు కలసి మెడిటేషన్ సెంటర్ నుండి అంబేత్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి దివ్యాంగుల పాఠశాలను సందర్శించడం అక్కడ పిల్లలతోకాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ క్రిసోలైట్, బ్రహ్మకుమారి పద్మజ , సుమలత, అనురాధ, నర్మద, బిందు, ప్రీతి, సుజాత ,లిఖిత, మోతీలాల్, మాధవి, సత్యనారాయణ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**శామ్, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును మంగళవారం మండలంలోని సమితి సింగారంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో పాటు ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అతిపెద్ద పాఠశాల అయిన తమ పాఠశాలలో కొన్ని వసతులు లేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అందుకు సంబంధించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలకు అత్యాధునిక హంగులతో తీర్చిదిద్దేనందుకు రూ.7,289 కోట్ల రూపాయల కేటాయిస్తుందని ఆయన అన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని, పాఠశాలలో కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని అన్నారు.



# సి.ఈ.ఆర్. క్లబ్ సభ్యులకి బహుమతుల పంపిణీ

**శామ్, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)**

జిఎం ఆఫీస్ నందు రుద్రంపూర్ సి.ఈ.ఆర్. క్లబ్‌కు సంబంధించి క్లబ్ బహుమతులను కొత్తగూడెం ఏరియా జి.ఎం. జక్కం రమేశ్ చేతుల మీదుగా పంపిణీ చేయడమైనది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్యులందరికి బహుమతులు పంపిణీ చేస్తునందుకు కమిటీ వారిని అభినందిచారు. అదే విదంగా సత్తుపల్లి ఉద్యోగులు కూడా త్వరలో కమిటీ వేసికొని అక్కడి సబ్యులకి కూడా వెంటనే బహుతులు పంచాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ కూడా రక్షణను ఇంటి నుండే పాటిస్తూ పని ప్రదేశాలలో రక్షణకి పెద్ద పీట వేసి రక్షణతో కంపనీ కి నిర్దేశించిన ఉత్పత్తి మరియు ఉత్పాదకతలను సాదించాలని కోరారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జిఎం జక్కం రమేశ్‌తో పాటు, టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓటు జిఎం ఆర్.నారాయణరావు, ఏజిఎం (సివిల్) సూర్యనారాయణ, డి.జి.ఎం.(పర్సనల్) సామూయెల్ సుధాకర్, డి.జి.ఎం(ఐ.ఈ) యోహాన్, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ రమనా రెడ్డి, క్లబ్ సెక్రెటరీ ఎం. శ్రావణ్ కుమార్ సీనియర్ పి.ఓ. జి.కె. ఓ.సి., జాయింట్ సెక్రెటరీ లిక్కి చంద్రశేఖర్, చిలక రాజయ్య, శేషం రాజు, జె. రాజు, శ్రీనివాస రెడ్డి, మహేశ్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం ఎన్నికల గోదాం వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వివి పాట్, ఈవియం గోడౌన్ తనిఖీ

**శామ్, డిసెంబర్06(కెరటం ప్రతినిధి)**



ఈవీఎం ఎన్నికల గోదాం వద్ద పటిష్ట పర్యవేక్షణ, నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మంగళవారం ఆయన వివి పాట్, ఈవియం గోడౌన్ తనిఖీ చేశారు. తనిఖీలో గోదాంకు వేసిన తాళం సీలును పరిశీలించారు. సీసీ కెమెరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గోదాం తనిఖీ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈవియం గోదాం తనిఖీ చేసి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. గోదాం తనఖీ నివేదికను ఎన్నికల సంఘ కార్యాలయానికి పంపాల్సిందిగా ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు ఎంఏ రాజును ఆదేశించారు. జిల్లాలో 25227 ఎన్నికల గుర్తింపు కార్డులు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అశోక్ చక్రవర్తి, ఏవో గన్య ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు ఎంఏ రాజు, నవీన్, సహాయ పోస్టల్ పర్యవేక్షకులు సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

